https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 7

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / సెప్టెంబర్ 22 / 2022

https://vijayamdaily.com




# పిల్లల ప్రాణాలతో.. చెలగాటం.!

- "మన ఊరు -మనబడి "కార్యక్రమానికి అర్థం మార్చేసిన కాంట్రాక్టర్
- నాసిరక నిర్మాణంతో కాంట్రాక్టర్ మాయాజాలం
- శిథిలావస్థ గోడల పైనే స్కూలు భవన నిర్మాణం
- నాసిరక ఇటుకలు, మెటీరియల్ వాడుతున్నారని పలు ఆరోపణలు ..!
- ప్రశ్నించిన తల్లిదండ్రులపై ఇంజనీర్ దురుసు ప్రవర్తన..!
- పాత భవనం వద్దు కొత్త భవనమే కావాలంటున్న స్కూల్ పిల్లల తల్లితండ్రులు.

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ అభివృద్ధి కోసం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మన ఊరు మనబడి కార్యక్రమంలో స్కూల్స్ పునరుద్ధరీకరణ,ప్రతి స్కూల్‌కు విద్యార్థుల సంఖ్యను భట్టి నూతన బిల్లింగ్ నిర్మాణాలు చేపట్టుట ఇలా పలు కార్యక్రమాలు చేస్తారు. అయితే కొంత మంది కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు అత్యాశ తోటి నాసిరక నాసిరకం నిర్మాణాలు చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతు "మన ఊరు-మన బడి "పథకం అర్థమే మార్చేస్తు న్నారు. పూర్తి వివర్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక

- మిగతా 3లో



## దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైంది

- పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోంది
- అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేయాలి : మంత్రి అజయ్
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 20(విజయంన్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నేతృత్వంలో చిత్తశుద్ధితో ముందుకెళు
_న్నదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- మిగతా 2లో

## రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయండి

### అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 20(విజయంన్యూస్):** రహదారి విస్తరణ పనులు నిర్ణీత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఖమ్మం-కోదాడ రహదారి విస్తరణ పనుల

- మిగతా 2లో



## కార్మికుల పక్షపాతి పువ్వాడ అజయ్

### మంత్రి పువ్వాడ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారీ చేరికలు

### పిఏ రవికిరణ్ సమక్షంలో టిఆర్ఎస్ కేవీలోకి చేరిన కార్మికులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 20(విజయంన్యూస్):** ఖమ్మం వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో పిఏ చిరుమామిళ్ల రవికిరణ్ సమక్షంలో ఆటో యూనియన్ కార్మికులు టిఆర్ఎస్ కార్మిక విభాగంలోకి చేరారు. ఈ సందర్భంగా రవి కిరణ్ మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్మికుల పక్షపాతి అని,మీకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో తనికెళ్ళ అడ్డాకి చెందిన

- మిగతా 2లో



## సూదిగాళ్ళు చిక్కారా..?

- ముగ్గురు నిందితులుగా గుర్తించిన పోలీసులు
- పట్టుకునేందుకు నాలుగు బృందాలు
- నరిశెట్టి వెంకటేష్, మోహన్ రావు, ఆర్ఎంపీ బండి వెంకట్ గా గుర్తింపు
- అక్రమ సంబంధమే హత్యకు కారణం..?
- సంచలనం కల్గించిన సూదిమందుతో హత్యకేసులో పోలీసుల పురోగతి...
- పరారీలో ఆర్ఎంపీ బండి వెంకట్..?



**ముదిగొండ/ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 20(విజయంన్యూస్):** అక్రమ సంబంధం హత్యకు దారితీసింది.. ఓ వ్యక్తి కోసం మరో ఇద్దరు వ్యక్తులు సహకరించి ఓ అమాయకుడ్ని హత్య చేశారు.. లిఫ్ట్ ఇవ్వమని అడిగి మోటర్ సైకిల్ ఎక్కి ఇంజక్షన్ ద్వారా హత్య చేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సంగతి తెలిసింది.. ఇప్పుడు ఆ సూదిగాళ్ళు చిక్కారు.. అత్యంత విచిత్ర కరంగా హత్య చేసిన నిందితులను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. మొదటిగా ఇద్దరు నిందితులని అందరు భావించి నప్పటికి హత్య చేసింది ముగ్గురుగా పోలీసులు నిర్ధారించారు.. అందులో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నట్లుగా ప్రచారం జరుగు తుండగా, మరోకరు పరారిలో

- మిగతా 2లో

## రహదారి విస్తరణ పనులను
# త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం-కోదాడ రహదారిని నాలుగు వరసల రహదారిగా విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి హైవే పొడవు 21.7 కి.మీ., బై పాస్ పొడవు 15 కి.మీ., ఉండగా, నేలకొండపల్లి గ్రామ పరిధిలో 5.3 కి.మీ., గోకినపల్లి గ్రామ పరిధిలో 2.7 కి.మీ., ముదిగొండ గ్రామ పరిధిలో 7 కి.మీ. ఉందని ఆయన



తెలిపారు. ఇట్టి రహదారిపై ఒక మేజర్ వంతెన, 9 మైనర్ వంతెనలు, 9 వియుపి లు, 51 బాక్స్ కాల్వర్టుల నిర్మాణాలు చేపడుతున్నట్లు, సర్వీస్ రహదారి 13.975 కి.మీ. మేర ఉన్నట్లు ఆయన అన్నారు. 7 మైనర్ వంతెనల, 7 వియుపి, 29 బాక్స్ కాల్వర్టుల నిర్మాణాలు ప్రగతిలో ఉన్నాయన్నారు. మిగులు పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆయన తెలిపారు. భూసేకరణలో భాగంగా నష్టపరిహారం ఇంకనూ అందని వారికి వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సేకరించిన భూముల్లో కట్టడాలు, బావులు, బోర్లు తదితరాలకు నష్టపరిహారం అందించాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు, తరలించిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ వైర్ ల బిగింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. నష్టపరిహారం చెల్లించిన భూముల్లో పనులు జరిగేలా చూడాలన్నారు. అడ్డుగా ఉన్న కట్టడాలను త్వరితగతిన తొలగించాలన్నారు. తనిఖీల్లో భాగంగా కలెక్టర్ ఓం మణి పద్మ గ్రానైట్స్ కు వెళ్లి, ఎంత మేర భూసేకరణ చేస్తుంది, సేకరణ భూముల్లో ఉన్న కట్టడాలు, మెషినరీని పరిశీలించారు. కట్టడాలు, మేషినరీ విషయంలో ఎంత మేర నష్టం జరుగుతున్నది ప్రతిపాదనలతో దరఖాస్తు సమర్పిస్తే, విచారించి న్యాయం చర్యలు తీసుకుంటామని గ్రానైట్స్ యజమాని ఆదినారాయణ కు సూచించారు. రహదారి విస్తరణతో ప్రజలకు రవాణా మరింత సులభతరం, క్షేమకరం అవుతుందని, భూములు కోల్పోతున్న వారు పనులకు ఆటంకం కలిగించకుండా సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నేషనల్ హైవే పిడి దుర్గాప్రసాద్, మేనేజర్ పద్మ, ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి తహశీల్దార్లు సుమ, శిరీష, దారా ప్రసాద్, నేషనల్ హైవే, విద్యుత్, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల పక్షపాతి
# పువ్వాడ అజయ్

(మొదటి పేజీ తరువాయి)

వారికి మంత్రి పువ్వాడ పిఏ రవి కిరణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్మిక విభాగం చురుకైన పాత్ర పోషించి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని రవికిరణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కార్మికులకు ప్రత్యేకమైన గుర్తింపు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కేవీ జిల్లా అధ్యక్షులు జానీ పాషా, నగర అధ్యక్షులు సెల్వరాజు, అడ్డా ప్రెసిడెంట్ వెంకన్న, నాయకులు గుప్తా, జానీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైంది

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. పోడు భూముల సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో భాగంగా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రి అజయ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏండ్లుగా



పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ పట్టాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న గిరిజనుల సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీలతో పాటు పోడు భూములకు పట్టాలిచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో 140 విడుదల చేశారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. అధికారులంతా సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి పోడు భూములను పర్యవేక్షించి వివరాలు సేకరించాలని ఆదేశించారు. పోడు రైతులకు పట్టాలు అందితే వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని ఏండ్ల కిందటి సమస్యకు తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసిఆర్ సారథ్యంలో శాశ్వత పరిష్కారం లభించినట్టయిందని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారంతో గిరిజనులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు వర్తిస్తాయని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. సుదీర్ఘమైన పోడు సమస్య శాశ్వత పరిష్కారానికై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించి, గిరిజనుల్లో ధైర్యం నింపారని, ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు అని అన్నారు. అడవి బిడ్డలకు అడవుల మీద ప్రేమ ఉంటుందని వారి జీవన సంస్కృతి అడవులతో ముడిపడి ఉంటుందన్నారు. అడవులను ప్రాణంగా చూసుకుంటారని వారి జీవికకు అడవుల్లో దొరికే తేనెతెట్టె, బంక, పొయిల కట్టెలు తదితర అటవీ ఉత్పత్తులకు మాత్రమే వారు అడవులను ఉపయోగించుకుంటారని ప్రభుత్వం వారి జీవన హక్కును కాపాడుతుందని మంత్రి తెలిపారు. సమస్య అంతా కూడా బయటి నుంచి పోయి అటవీ భూములను ఆక్రమించి, అటవీ సంపదను నరికి, దుర్వినియోగం చేసేవారితోనేనని వారి స్వార్ధానికి అడవులను బలికానివ్వమని స్పష్టం చేశారు. పోడు భూముల సమస్య పరిష్కారమైన మరుక్షణం నుంచే అటవీభూముల రక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలను ప్రారంభిస్తుందని వెల్లడించారు. పోడు రైతుల దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైందని ఏళ్లుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న గిరిజనుల పోడు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తోందని అన్నారు. గత ప్రభుత్వాలు పోడు రైతుల గోడును పట్టించుకోలేదని సమస్య పరిష్కారం కోసం కనీసం ఆలోచన కూడా చేయలేదన్నారు. స్వరాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో పోడు రైతుల గోడు తీర్చి, పట్టాలు అందజేయాలని నిర్ణయించిందని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించి, గిరిజనుల్లో ధైర్యం నింపారని చెప్పారు. అన్నమాటకు కట్టుబడి గతేడాది నవంబర్ నెలలో గ్రామ గ్రామాన సదస్సులు పెట్టిన అధికారులు పోడు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వివరించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, హరిప్రియనాయక్, మెచ్చా నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా వినీత్, ఐటిడిఎ పిఓ గౌతమ్, జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఆర్డీఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# సూదిగాళ్ళు చిక్కారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు తెలుస్తోంది.. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం, వల్లభిలో లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తిని ఇంజక్షన్ తో హత్య చేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, చింతకాని మండలం బొప్పారం గ్రామానికి చెందిన షేక్ జమాల్ సాహెబ్(55) తన కూతుర్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గండ్రాయి గ్రామానికి ఇవ్వగా, బిడ్డను చూసేందుకు జమాల్ తన మోటర్ సైకిల్ పై వల్లబి మీదగా గండ్రాయి వెళ్తున్నాడు. మార్గం మధ్యలోని బాణాపురం- వల్లభి మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి లిఫ్ట్ ఇవ్వమని అడగ్గా, మోటర్ సైకిల్ ఆపి ఎక్కించుకున్నాడు. అప్పటికే మాస్క్ ధరించి గుర్తు పట్టని విధంగా క్యాఫ్ పెట్టుకున్న ఆ గుర్తు తెలియని నిందితుడు బాణాపురం దాటి తరువాత వల్లభి పొలాల సమీపంలో మోటర్ సైకిల్ పై ఉన్నఆ వ్యక్తి జమాల్ సాహెబ్ కు వెనక నుంచి ఇంజక్షన్ ఇచ్చి మోటర్ సైకిల్ దిగి పరారైనట్లుగా పలువురు స్థానికులు తెలిపారు. దీంతో జమాల్ సాహెబ్ అక్కడిక్కడే చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్నఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, సీఐ శ్రీనివాస్ రావు, ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని ధర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్య ఎలా జరిగింది..? ఎందుకు జరిగిందనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే ఆయన సంబంధికులు హత్య చేశారా..? ప్రొఫిషనల్ కిల్లర్స్ హత్య చేశారా..? సైకో హత్య చేశారా..? అనే విషయంపై ఆరా తీసిన పోలీసులు హత్యకు సంబంధించిన కొన్ని వివరాలను సేకరించి నాలుగు బృందాలుగా రంగంలోకి దింపారు.

### హత్య కేసులో ముగ్గురు నిందితులు..?

వల్లభిలో జరిగిన హత్య కేసులో పురోగతి లభించింది. నాలుగు బృందాలుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. సీసీ కెమోరాల ద్వారా, సెల్ ఫోన్ల ద్వారా నిందితులను గుర్తించినట్లు సమాచారం. చింతకాని మండలం, నామారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గోదా మోహన్ రావు, ట్రాక్టర్ డ్రైవర్ నర్సింశెట్టి వెంకటేశ్వర్లులు హత్యకు కుట్రపన్నినట్లుగా తెలుస్తోంది.. అయితే అందుకు ఖమ్మంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న బండి వెంకటేశ్వర్లు అనే అతను ఇంజక్షన్ తీసుకొచ్చి హత్యకు ప్లాన్ చేసినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్ఎంపీ వెంకటేశ్వర్లు లిఫ్ట్ అడిగి ఇంజక్షన్ ఇచ్చి హత్య చేసినట్లుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ మేరకు వీరు ముగ్గురు నిందితులుగా తెల్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే అందులో మోహన్ రావు, వెంకటేష్



ఇద్దరు పోలీసుల అదుపులో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండగా, బండి వెంకటేశ్వర్లు పరారిలో ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటి వరకు పోలీసులు అధికారికంగా ధ్రువీకరించలేదు.

### అక్రమ సంబంధమే హత్యకు కారణమా..?

జమేల్ సాహెబ్ హత్యకు ప్రధాన కారణం అక్రమ సంబంధమేనని పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. లేటు వయస్సులో చిగురించిన ప్రేమాయణంలో ప్రియుడు, ప్రియురాలు ఇద్దరు కలిసి హత్యకు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దిశగా విచారణ చేపట్టిన పోలీసులు నింధితులను పట్టుకోవడానికి మార్గం సులువైనట్లు తెలుస్తోంది.. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే ఆలోచనతో హత్య చేసినట్లు ప్రచారం జరుగుతుంది.. అయితే ఇప్పటి వరకు పోలీసులు ఎక్కడ కూడా ధ్రువీకరించలేదు.. సమచారం మేరకు మాత్రమే ప్రచురిండం జరుగుతుంది. పూర్తి వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది.

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
VijayamTV
విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# పిల్లల ప్రాణాలతో చెలగాటం..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలోని మసీద్ రోడ్ నందు ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల ఎంతో పురాతనమైనది పాఠశాల అని స్థానిక తల్లిదండ్రులు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మనఊరు-మనబడి నిర్మాణం పేరుతో పాఠశాలల మరమ్మతుల నిర్మాణం కోసం 18 లక్షల రూపాయల పైచిలుకు వెచ్చించింది.

పురాతన పాఠశాలలను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులతో కలిసి తీర్మానం చేసిన సంగతి తెలిసిందే.

అయితే పట్టణంలో సుమారు 40 సవంత్సరాలపై చిలుకు ఎంపీపీఎస్ పాఠశాల ఉందని ఆపాఠశాల గోడలు గతంలో పిల్లర్ లేకుండా నిర్మించడం జరిగిందని ఇప్పుడు ఆ గోడలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుతున్నారు.

"మనఊరు మనబడి" పేరుతో ఎంపీపీఎస్ నూతన పాఠశాల నిర్మాణం చేపట్టాల్సింది ఉండగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాత పాఠశాల గోడల పైనే నిర్మాణం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాత బడి వద్దు కొత్త బడే ముద్దని తల్లిదండ్రులు చెబుతున్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇదే బడిలో చదువుకున్నామని అప్పుడే గోడలు,కూలిపోయే స్థితిలో ఉండేయని తెలిపారు. అలాంటిది ఏ ఉద్దేశంతో పాత బడిపై నిర్మాణం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం నూతన నిర్మాణం చేపట్టామని నిధులు కేటాయిస్తే నిధులు పక్కదారి పట్టించి పాతబడిపై అడపాదడపా నిర్మాణం చేస్తున్నారని విద్యార్థి తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు.

ఈ విషయమై భవన నిర్మాణం పరిరక్షిస్తున్న ఇంజనీర్‌ను ప్రశ్నిస్తే మీకేం తెలుసు మా కంటే ఎక్కువ మీకు తెలుసా అంటూ తల్లిదండ్రులపై తిరుగుబాటు చేస్తున్నాడని చెబుతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలక్టర్ స్పందించి గాలిలో నిర్మించే భవనాలు కాకుండా పూర్తిస్థాయిలో పాఠశాల భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకొని వీరికి ఇచ్చినటువంటి లైసెన్స్ రద్దు చేసి మరో కాంట్రాక్టర్‌తో మరో ఇంజనీరును పెట్టి నూతన భవనం నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనిచో పాఠశాల భవనం ముందు నిరాహార దీక్ష చేస్తామని తల్లిదండ్రుల హెచ్చరిస్తున్నారు.

## పిల్లల ప్రాణాలు బలి తీసుకునే విధంగా ఆ బిల్డింగ్ నిర్మిస్తే సహించేది లేదు



సారపాక జిల్లా పరిషత్ స్కూల్లో తల్లిదండ్రులు ఆవేదన చెందుతు మీడియా ముందుకు వచ్చారు కానీ అది వాస్తవంగా 18 లక్షల తోటి నిర్మిస్తున్న బిల్లింగ్ కి పిల్లర్లు లేకుండా పాత గోడల మీద స్లాబ్ వేస్తే ఎలా ఆగిద్ది అది వెంటనే బూర్గం పాడు ఎంఈఓ సమ్మయ్య దీనిపైన స్పందించాలని ఇది వాస్తవాలు అవాస్త వాలు అనేది తేల్చాల్సిన బాధ్యత మిపై ఉందని,నిర్మిస్తున్న కాంట్రాక్టు మరి ఎవరు అతను అంత దారుణంగా నాన్నతలేని బిల్డింగ్ నిర్మించి లక్షల లక్షలు ఎలా తినాలని చూస్తున్నారు పిల్లల ప్రాణాలు బలి తీసుకునే విధంగా ఆ బిల్డింగ్ నిర్మిస్తే సహించేది లేదని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. దీనిపైన సరైన చర్యలు ప్రభుత్వం గాని అధికారులు గాని చర్యలు తీసుకోపోతే పిల్లల తల్లిదండ్రుల తోటి ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.

– సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

## పిల్లర్స్‌తోటి స్కూల్ బిల్డింగ్ నిర్మాణం చేయాలి

– హెచ్. ఎం సత్యనారాయణ



40 సంవత్సరాల గోడపై బిల్డింగ్ నిర్మాణం చేపడితే కూలిపోయే ప్రమాదం వుంది. అలా కాకుండా నూతనంగా పిల్లర్స్ తోటి స్కూలు భవన నిర్మాణం చేపట్టాలని మా స్కూల్ తరఫున యాజమాన్యం తరఫున కలెక్టర్‌కి విన్నవించుకుంటున్నాను.

# ఖోఖో జిల్లా జట్ల ఎంపికకు..విశేష స్పందన

**కల్లూరు టౌన్, సెప్టెంబర్20(విజయం న్యూస్):** కల్లూరు ప్రభుత్వ పాఠ శాలలో మంగళవారం జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ బాలబాలికల ఖోఖో జిల్లా జట్ల ఎంపికకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాల నలుమూలల నుంచి బాలికల 62, బాలురు 75



మంది పోటీపడ్డారు.అత్యంత ప్రతిభ కనబరిచినటువంటి క్రీడాకారులని బాలికల నుంచి 15 మందిని, బాలుర నుంచి 15 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28,29,30 తేదీల్లో మహ బూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కోకో పోటీల్లో ఖమ్మం జిల్లా జట్టుని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనటానికి సిద్ధం చేయడం జరిగింది.

ఈ ఎంపికలు ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఇక్కడకు వచ్చినటువంటి క్రీడాకారుల కు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయటం జరిగింది.అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన టానికి వెళ్లేటటువంటి 30 మంది క్రీడాకారుల కు ఏకే డిజిటల్స్ అధినేత గూడూరు కోటిరెడ్డి రెండు జట్ల క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించడం జరుగుతుంది.

ఇక్కడకు వచ్చిన టువంటి క్రీడాకారుల పర్యవేక్షణను కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు,వ్యాయామ దర్శకులు టి.లక్ష్మీనరసయ్య పర్యవేక్షించారు. అలాగే కల్లూరు గ్రామ సర్పంచ్ లక్కినేని నీరజా వచ్చినటు వంటి క్రీడాకారులకు క్రీడవస్తువులు కల్పించి వారి యొక్క సహాయ సహకారాలు అందిం చారు.ఖమ్మం జిల్లా ఖోఖో అసోసియేషన్ బాధ్యులు అధ్యక్షులు పి.రామయ్య ,ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య, జాయింట్ సెక్రటరీ పుణ్యపుర్తి నరసయ్య, కోశాధికారి చేపూరి శ్రీహరి, టెక్నికల్ అఫీషియల్‌గా భద్రాద్రి కొత్తగూడెం నుంచి రామారావు, కృష్ణ పవన్, కుమార్ ప్రసాద్, ఖమ్మం జిల్లా నుంచి టెక్నికల్ అఫీషియల్స్‌గా నక్కా వెంకటే శ్వర్లు ,సత్యనారాయణ రెడ్డి,పి కవిత,చంద్రకల విజయ్ కుమారి పాల్గొని ఇండెక్స్ తీసి వారిని 200 పాయింట్లు ఎవరైతే ఉన్నారో వారిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఖమ్మం జిల్లా జట్ల ను ఎంపిక చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి తోపుడు బండి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె సాదిక్ అలీ మౌలిక వసతులు కల్పించి తోడ్పాటు అందించారు.

# అశ్వారావుపేట మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట సెప్టెంబరు 20( విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పేరాయి గూడెం పంచాయతీ ఇందిరా కాలనీలో గల సుజీవరావు బైబిల్ మిషన్ చర్చ్ నందు గౌరవ సలహాదారులుగా ఉన్నటువంటి పాస్టర్ సీయోను కుమార్ పాస్టర్ జయరాజు . అలాగే పాస్టర్ జవహర్ లాల్ నెహ్రూ బ్రదర్ బెంజిమెన్ 140 సభ్యుల చేత అశ్వారావుపేట మండలం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్ష, కార్యదర్శులను, ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ సున్నం సీయోను కుమార్ మాట్లాడుతూ క్రైస్తవులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఈ పరిస్థితుల్లో మనం ఎదుర్కొనాలి అంటే మండలంలో క్రైస్తవ సోదరులందరూ ఐక్యతతో ఉండాలని అన్నారు మనం ఇతరులను ప్రేమిస్తేనే







పరిచర్య చేయగలమని మనం ప్రేమిస్తున్నాం కాబట్టే మన జీవితాలను ప్రభువుకు అర్పించామన్నారు పాస్టర్ నడ్డి దేవదాసు. మాట్లాడుతూ సేవకులు అందరూ ప్రేమ కలిగి ఉండాలని స్నేహపూర్వకంగా ప్రేమతో అందరితో కలసి ఉండాలని వివరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా పాస్టర్ తొర్లపాటి వెంకటరత్నం అశ్వారావుపేటఉపాధ్యక్షులుగా పాస్టర్ సుజీవరావు అశ్వారావుపేట కార్యదర్శిగా పాస్టర్ రమేష్ గుమ్మడవల్లి సహాయ కార్యదర్శిగా జాషువా ఆసుపాక కోశాధికారిగా పాస్టర్ శ్యామ్ అశ్వారావుపేట లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుగు జాకబ్ సేవ ప్రేమ్ కుమార్ . పాస్టర్ డి మోజేష్ పాస్టర్ జాన్సన్ ప్రకాష్ రావు విజయ్ కుమార్ మరియు మండల సేవకులు పాల్గొన్నారు.






# తుడుం దెబ్బ సభను జయప్రదం చేయండి...

- కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మైపతి అరుణ్, అలెం కోటి....
- తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుల పిలుపు....



**మణుగూరు ,సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** పినపాక నియోజకవర్గం లోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో కొమరం భీమ్ విగ్రహాన్ని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మహిపతి అరుణ్ కుమార్, అలెం కోటి పూలమాలతో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 30న భద్రాచలంలోని సమ్మక్క, సారలమ్మ గిరిజన భవనంలో జరిగే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ సభను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మై పతి అరుణ్ కుమార్ ,ప్రచార కార్యదర్శి అలెం కోటి ఆదివాసి గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు ఆదివాసుల జీవనం, మనుగడ, హక్కులు, చట్టాలు ప్రమాదంలోకి నానాటికి నెట్టబడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల వలన రాజకీయ కుట్రాల వల్ల ఆదివాసి ప్రాంతాలకు భవిష్యత్తు కాలంలో రక్షణ లేదనేది తేలిపోతుందన్నారు. భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ భూభాగం మన రాష్ట్రంలో 17352 చదరపు కిలోమీటర్లు ఉండగా గోండు లాంటి ఆదిమ తెగలు దట్టమైన అడవుల్లో గోదావరి నది పరివాహ ప్రాంతాల్లో అడవి ఆధారంగా జీవనం సాగిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోడు భూములకు పట్టాలిచ్చే క్రమంలో నాటి కాంగ్రెస్ పార్టీ కొన్ని భూములను పెండింగ్ క్లైమ్ గా పెట్టిందని అందులో మూడు లక్షల ఎకరాలకు పట్టాలు అందించలేదని తెలంగాణ వచ్చాక న్యాయమైన భూములపై అడవి శాఖ అధికారుల దాడులు అధికం అయ్యాయని అన్నారు. హరితహారం జులుం విడిచి ఆదివాసి మహిళలను అర్ధనగ్నంగా లాక్కెళ్ళిన ఘనత వారికే దక్కిందన్నారు. 140 జీవోలను తెలంగాణ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని ఇచ్చిన హామీలు మాయమాటలు తప్ప నెరవేరవని ఈ జీవో వల్ల ఆదివాసులకు ఎటువంటి న్యాయం జరగదని ఎద్దేవా చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని లేనియెడల పోరాటాలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆంధ్రలో కలిసిన భద్రాచలం చుట్టుప్రక్కల పంచాయతీలను తెలంగాణలో కలపాలని 2014లో పోలవరం పేరుతో మూడు లక్షల ఆదివాసులను జల సమాధి చేసి తెలంగాణను ఏర్పాటు చేసుకుంటే నేటికీ ఆదివాసులకు ఎటువంటి న్యాయం చేకూర్చలేదని ఆగ్రహించారు. భద్రాచలంలో జరిగే సభకు ఆదివాసి సంఘాలు, రాజకీయాలకు అతీతంగా రావాలని ఆదివాసి విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, మేధావులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి గొగ్గలి ఆర్కే దొర, మండల అధ్యక్షుడు కొమరం శ్రీను, సత్య లింగం, రాకేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి,ఎయిడ్స్ క్షయాలపై అవగాహన సదస్సు

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 20 (విజయంన్యూస్):** తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో మంగళవారం సుఖ వ్యాధులు క్షయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ అవగాహన సదస్సును చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వి.అలివేలమ్మ, సహకారంతో బీరోలు గ్రామంలో హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయాలపై సదస్సును నిర్వహించారు కార్యక్రమమును ఉద్దేశించి సూపర్వైజర్ డి.నిరోషా, మాట్లాడుతూ గ్రామంలో అన్ని రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయాలపై పూర్తి అవగాహన కలిగేలా వివరించారు గ్రామంలోని 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించుకోవాలని హెచ్ఐవి నిర్ధారణ ఒక రక్త పరీక్ష ద్వారా నే తెలుస్తుందని హెచ్ఐవి పరీక్ష చేయించుకోవడం వలన వారి హెచ్ఐవి స్థితిని తెలుస్తుందని అన్నారు అనంతరం గ్రామ కార్యదర్శి వెంకటరమణ, మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ మాస్కులు ధరిస్తూ తరచూ చేతులను శుభ్రపరచుకోవాలని వేడి చేసి చల్లార్చిన నీరు తాగితే మంచిదని మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరి వ్యాక్సిన్ వేయించు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో లింకు వర్కర్స్, స్కీమ్ వర్కర్స్ పి.మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# టెన్షన్ ఎందుకు దండగా...!
# పొంగులేటి అండ ఉండగా...!!

- దుమ్ముగూడెంలో మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డి పర్యటన
- బాధిత కుటుంబాలకు ఓదార్పు... ఆర్థికసాయం
- ఎల్లప్పుడూ అండగా ఉంటాననే హామీతో కొనసాగిన పర్యటన

**దుమ్ముగూడెం, భద్రాద్రికొత్తగూడెం, సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** ఏ అక్కా... అన్న... తమ్ముడు... చెల్లి బాధలు పడొద్దు.... పూట ఎలా గడుస్తుంది...? కష్టాలు ఎలా తొలగుతాయి..? అనే టెన్షన్ అసలే పెట్టుకోవదు. ఏ సమస్య వచ్చినా పరిష్కారించేందుకు ఓ అన్నగా... తమ్ముడిగా నేను అండగా ఉంటా..! ఏ క్షణమైనా బాధితులు వారి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే చాలు క్షణాల్లో ఆ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని పర్ణ శాల గోదావరి ముంపు ప్రాంతాలను పరిశీలించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. అదేవిధంగా సీతానాగారం, చిన్నబండిరేవు, పెద్దనల్లబెల్లి, చిన్ననల్లబెల్లి, సున్నంబట్టి, బైరాగులపాడు, దబ్బనూతల, కొత్తూరు, దుమ్ముగూడెం, లక్ష్మీనగరం, గంగోలు, నందులచలక, సీతారాంపురం, నర్సాపురం, పాతమారేడుబాక, తూరుబాక గ్రామాల్లో పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఎల్లప్పుడూ శీనన్న అండగా ఉంటాడనే భరోసాను బాధితులకు కల్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.







### అవ్వ తాతలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ పలకరింపు

**-వృద్ధాశ్రమాన్ని సందర్శించి వస్త్రాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన పొంగులేటి శీనన్న**

**అశ్వాపురం :** సీతారాంపురం గ్రామంలో మానవయ్య వృద్ధుల ఆశ్రమాన్ని మంగళవారం తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్నటువంటి అవ్వ తాతలతో ముచ్చటించారు. వారి ఆరోగ్య స్థితిగతుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు వస్త్రాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం మండలం ఎంపీపీ శ్రీమతి ముత్తినేని సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫుద్దీన్, మండల కో-ఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు షేక్ ఖదీర్, ఎంపీటీసీ కమటం నరేష్, వేములపల్లి రమేష్, ఓరుగంటి రమేష్, ముత్తినేని వాసు, వీరమాచినేని రాజా, బికసాని సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహక అధ్యక్షులు వాసిరెడ్డి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ కమటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేటుగా ఎంపికైన రాందాస్ నాయక్



**వైరా సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేటుగా ఎంపికైన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మరియు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్-చార్జి మాళోత్ రాందాస్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు.డెలిగేటుగా ఎంపిక చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాదుకి వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా...

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** సీసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొ శాసనసభ్యులు వనమా వేంకటేశ్వర రావు కొత్తగూడెం,





పాల్వంచ, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాలకు చెందిన 40 మంది పేదలకు సిఎం సహాయ నిధి చెక్కులు వనమా పంపిణీ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కలిపి 16 లక్షల 52 వేల రూపాయల విలువైన సీ.ఎం. ఆర్. ఎఫ్. చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పాల్వంచ జెడ్పీటీసీ బరపటి వాసు, ఎంపీపీ సరస్వతి పాల్గొన్నారు.



## జల్లేపల్లిలో ఘనంగా పోషణ మాసం

# "పోషక పదార్థాల ప్రదర్శన"

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండల జల్లేపల్లి గ్రామం లో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాలలో పోషక పదార్థాలకు సంబంధించిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మొదలగు పోషక విలువలు కలిగిన వాటిని ప్రదర్శించినారు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఎసిడిపిఓ ఉదయశ్రీ, మాట్లాడుతూ పిల్లలకు పోషక విలువలు కలిగిన పదార్థాలపై వివరించి పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్ ప్రసునకుమారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృష్ణయ్య, ఉపాధ్యాయులు మక్సుద్, ఆలి, నళిని అంగన్వాడి ఉపాధ్యాయురాలు గాదరి.మలుసూరమ్మ, పద్మ, ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రియాంక మృతిరాలి మరిది వీరంగం..

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** పాల్వంచ మండలం నాగరంకు చెందిన గర్భిణీ పొలగాని ప్రియాంక (23) సం" విపరీతమైన



కడుపునొప్పి రావడంతో కొత్తగూడెం పట్టణంలోని రామవరం వద్దగల ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో మృతి చెందిన వార్త తెలిసిందే కానీ ప్రియాంక మరియు ఆమెకు పుట్టిన బిడ్డ పరిస్థితి విషమంగా ఉందని వారికి సంబం ధించిన ఆసుపత్రిలోని పత్రాలను ఇవ్వాలని కుటుంభ సభ్యులు అడగ్గా వారిని తిప్పించు కుంటున్నారని తిరిగి తిరిగి వేసారి పోయామనే ఆవేదన చెందుతూ మంగళవారం మృతురాలి బంధు వులు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిటికీ అద్దం ధ్వసం చేశారు.

## నేడు నామ క్యాంప్ ఆఫీస్‌లో చెక్కుల పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 20:** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సిఫార్స్ తో మంజూరైన 89 ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను బుధవారం ఖమ్మంలోని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు లబ్ధిదారులకు స్వయంగా అందజేసేందుకు ప్రత్యేకించి ఏర్పాట్లు చేసినట్లు ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అశ్వారావుపేట, మధిర నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేయనున్నట్లు పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న లబ్ధిదారులంతా సకాలంలో క్యాంప్ కార్యాలయానికి వచ్చి, చెక్కులను స్వీకరించాలని నామ క్యాంప్ ఆఫీస్ కోరింది



# కాంటాక్ట్ కార్మికుల సమస్యను పట్టించుకోని ఎమ్మెల్యే రేగా కాంతారావు

- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె ప్రభుత్వ విప్‌కు గానీ ముఖ్యమంత్రికి గాని పట్టదా?
- ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి గడ్డం అనురాధ.

**మణుగూరు, సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** వేతన పెంపు కోసం తమ హక్కుల సాధన కోసం గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల గోడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగ కాంతారావు కి పట్టదా అని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి గడ్డం అనురాధ సూటిగా ప్రశ్నించారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె నేపథ్యంలో కూనవరం రైల్వే గేట్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద మంగళవారం ఉదయం ఆమె కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు .ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులనే వారే ఉండరని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి పురోభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న కాంట్రాక్ట్ కార్మికులు పెరిగిన నిత్యవసర వస్తువుల నేపథ్యంలో కష్టాలు తీర్చే టందుకు కొద్దిపాటి వేతనాలు పెంచాలని తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని .గత 12 రోజులుగా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి కానీ ఈ ప్రాంత ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కానీ స్పందించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, సమస్య పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సింగరేణి యాజమాన్యాన్ని జేఏసీ నాయకులతో చర్చించే విధంగా ప్రభుత్వ విప్ గా రేగా కాంతారావు కృషి చేస్తే సమస్య తేలిగ్గా సానుకూలంగా పరిష్కారం అవుతుందని .ఆ దిశగా ఆయన ఆలోచన చేయాలని ఆమె కోరారు, కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మద్దతుగా అవసరమైతే ఎమ్మెల్యే పదవిని కూడా వదులుకుంటానని రామగుండం



ఎమ్మెల్యే కోరుగంటి చందర్ నిలబడ్డారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు, సింగరేణి పురోభివృద్ధిలో సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల చెమట చుక్కలు ఉన్నాయనే విషయాన్ని గుర్తించి సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా అరుణోదయ కళాకారులు, కొండలరావు, స్థానిక కాంట్రాక్ట్ కార్మిక కళాకారులు సీత, ముత్తమ్మ బృందం పాడిన పాటలు అందరినీ ఉత్సాహపరిచాయి ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు పి ఆదిలక్ష్మి, ఏ మంగీలాల్, సాధనపల్లి రవి, మిడిదొడ్ల సంతోష్, నాగార్జున, సంజీవరావు లక్ష్మణ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ దేగల సంతోష్, శశి కుమార్, అమృతరావ్, టి భద్రం, శంకర్, శివ, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, రుక్మిణి, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, నాగమణి, వెంకటరమణ ,గట్టమ్మ, సూరమ్మ ,సరోజినీ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు పలు రాజకీయ సంఘాల మద్దతు...

- ఆర్థిక సమస్యనే కాదు ఆత్మాభిమాన సమస్యను కూడా పరిష్కరించాలని డిమాండ్.
- 12వ రోజుకు చేరిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె.
- పలు రాజకీయ పార్టీల ప్రజాసంఘాల మద్దతు.

**మణుగూరు సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** ఆర్థిక సమస్యతోపాటు ఆత్మాభిమాన సమస్యను కూడా పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. వేతనాల పెంపు, పెండింగ్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కొనసాగుతున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 12వ రోజు కి చేరుకుంది, ఈ నేపథ్యంలో కూనవరం రైల్వే గేట్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దీక్ష శిబిరం వద్ద జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడారు వేతనాల పెంపు సమస్యతో పాటు, సింగరేణి వైద్యశాలలో కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు కూడా ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ట్రీట్మెంట్ ఇవ్వాలని లేదా ఈఎస్ఐ వైద్యం అందించాలని, సింగరేణి క్యాంటీన్లలో మిగిలితే చూద్దాం అనే పద్ధతిలో కాకుండా కాంటాక్ట్ కార్మికులకు కూడా బడ్జెట్ కేటాయించాలని విధి నిర్వహణలో గాయాల పాలైన కాంట్రాక్ట్ కార్మికులకు వారు కోలుకునేంతవరకు వైద్యం తో పాటు వేతనం కూడా చెల్లించాలని, ప్రమాద బీమా తో పాటు సోషల్ సెక్యూరిటీ ఫండ్ కూడా ఏర్పాటు చేయాలని అన్ని ఏరియాలలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ప్రతి ఏడాది ఎప్పటికప్పుడు సీఎం పిఎఫ్ లెక్కలు చూపాలని , సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలను కూడా చదువుకు ప్రోత్సహించాలని, ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లతో పాటు ఇతర కాంటాక్ట్ కార్మికులకు కూడా మెడికల్ విటిసి ఫీజు రిమెంబర్ తిరిగి చెల్లించాలని .పని భద్రత కక్ష సాధింపు చర్యలు ఉండకూడదని , బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని వారు సులబ్ కర్మచారీల సమస్యలు పరిష్కరించాలని , ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని .ఈ వేదిక ద్వారా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు 22వ తేదీ చర్చలలో పురోగతి ఉంటుందని తాము ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి గడ్డం అనురాధ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా, అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మోరా రవి, కె సురేందర్, న్యూ డెమోక్రసీ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వై రాంగోపాల్, మున్నా లక్ష్మీకుమారి, ఆర్ లక్ష్మీనారాయణ, జంగం మోహన్ రావు,దుగ్యాల సుధాకర్, ఎస్.కె సర్వర్, రాజబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ )జిల్లా నాయకురాలు పి ఆదిలక్ష్మి, అరుణోదయ కళాకారుడు కొండలరావు, మణుగూరు పట్టణ ప్రముఖులు స్వచ్ఛంద సేవకులు బుద్ధరాజు నవీన్ బాబు లు సమ్మెకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ సమస్యను త్వరగతిన పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిసేపు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, ఆర్ మధుసూదన్ రెడ్డి, అక్కి నరసింహారావు, గౌని నాగేశ్వరరావు,పొదిల వీరభద్రం, ఏ మంగీలాల్, ఎండి గౌస్, ఉప్పు తల నరసింహారావు, కృష్ణయ్య,ఎం సంతోష్, యగ్గడి ప్రభాకర్, పెద్ద ఎత్తున మహిళ కాంట్రాక్ట్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఋణాలు పంపిణీ చేసిన

# సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి

**కల్లూరు రూరల్ సెప్టెంబర్20(విజయం-న్యూస్):** కల్లూరు మండలం కోర్లగూడెం సొసైటీ పరిధిలో గల పేరువంచ, ముగ్గువెంకటాపురం,నారా యణపురం, రామకృష్ణాపురం, ఎర్రబంజరు గ్రామాల రైతులకు మంగళవారం నాడు కోర్ల గూడెం సొసైటీ అధ్యక్షులు కీసర వెంకటేశ్వరరె డ్డి చేతులు మీదుగా 60 లక్షలు రూపాయల ఋణాల చెక్కులు కోర్లగూడెం సొసైటీలో ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ అధ్యక్షులు సిఈఓ కృష్ణారావు, బ్యాంక్ మేనేజర్ అనిల్, సూపర్వైజర్ జనార్ధన్,సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



vijayam_daily vijayam_telugu vijayam_news విజయం



## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యం పెంచాలి

◆ ఐటీడీఏ డీడీ ఆర్ రమాదేవి

**చంద్రుగొండ సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఐటీడీఏ డీడీ (డిప్యూటీ డైరెక్టర్) ఆర్ రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను



ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలను మొత్తం కలియతిరిగి పాఠశాల పరిసరాలను, వంటశాలను, డైనింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం పాఠశాల గదిలోకి వెళ్లి విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు దీనిని దృష్టిలో పెట్టుకొని తమ పిల్లలను ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సామర్థ్యంతో పాటు హాజరు శాతం నమోదు అయ్యేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలు, వార్డెన్ కళ్యాణి పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందేది ఎప్పుడు?

**మణుగూరు సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** మణుగూరు 100 పడకల హాస్పిటల్ కి వచ్చిన డిఎం & హెచ్ఓ డాక్టర్ రవి బాబు ని సెప్టెంబర్ 20 న మణుగూరు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి వంద పడకల హాస్పిటల్ ను పూర్తిగా వినియోగంలోకి తేవాలని వైద్యులను పూర్తిస్థాయిలో నియమించాలని, హాస్పిటల్ కు జనరేటర్ సౌకర్యం కల్పించాలని, కోరారు. ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు ఎనిమిది నెలలుగా జీతాలు లేకుండా పనిచేస్తున్నారని .ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఆపరేషన్ థియేటర్ సాధ్యమైన తొందరగా



ఏర్పాటు చేయాలని తెలియజేశారు. మణుగూరు అశ్వాపురం పినపాక కరకగూడెం మండలాలకు పెద్దదిక్కుగా ఉన్న ఈ ప్రభుత్వాసుపత్రి నీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరడమైనది. డాక్టర్ రవి బాబు డిఎంహెచ్వో సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయిలో వినియోగం లోకి తెస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పులిపాటి పాపారావు, ఎస్ వి వి నాయుడు కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ ఎండి షరీఫ్, కోడెం సాంబశివరావు, కొమరం సైదులు, కొమరం రామ్మూర్తి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి యువతులకు వరం కల్యాణలక్ష్మి పథకం..

◆ ఎంపీపీ బానోత్ పార్వతి

**చంద్రుగొండ సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** పేదింటి యువతులకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఎంపీపీ భానోత్ పార్వతి స్పష్టం చేశారు. మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో 18 మంది కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు ఆమె చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదింటి యువతని ఆదుకోవాలని, ఆర్థిక ఇబ్బందులు ఏ పేదింటి ఆడపిల్ల పెళ్లి ఆగి పోకూడదనే ఉన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎస్టి, ఎస్సీ, బీసీ, మైనార్టీ ఓసీ లో నీ పేదింటి యువతులకు సైతం కళ్యాణ లక్ష్మి పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వార్ల రవికుమార్, జిల్లా రైతు బంధు కన్వీనర్ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పీటిసి కొనకొండ్ల వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవులు చంద్రరావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దార వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, భూపతి శ్రీనివాసరావు, ఉన్నం



నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, మాలోత్ బోజ్జా నాయక్, గాదె లింగయ్య, సూరా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 33వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని



నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 33వ రోజుకు చేరుకున్నాయి.దీక్షలో కూర్చున్న వారు కుంజ వెంకటరమణ, ఎస్.కె రహి మున్నీసా,ఎస్ కే గౌసియా బేగం,పిల్లలమర్రి దామోదరం, జక్కం శ్రీనివాసరావు, పింగిలి వెంకన్న తదితరులు. దీక్షలో కూర్చున్న వారికి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి, సామాజిక కార్యకర్త నారపోగు శ్రీనివాసరావు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు అందించి దీక్ష ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 33 రోజులుగా అకుంఠిత దీక్షతో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల సహకారంతో రిలే నిరాహార దీక్షను నడిపిస్తున్న కమిటీ వారికి అభినందనలు తెలియజేశారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ బూర్గంపహాడ్ గ్రామం పోలవరం ప్రాజెక్టు వలన పూర్తిగా మునిగి పోతున్నది కాబట్టి ఈ ప్రాంతాన్ని పోలవరం ముంపు బాధిత ప్రాంతంగా గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించేలా తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన వారు ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీను, సిపిఎం నాయకులు కొమరరాజు సత్య నారాయణ,కె.వి రమణ, దామర శ్రీను,రాజేశ్వర్ రెడ్డి, ఎస్కే నయీమ్,శాంకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు

◆ ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఘనంగా సీమంతాల నిర్వహణ

**బూర్గంపహాడ్,సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల లో భాగంగా మంగళవారం స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు సీమంతాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఈ సమయంలో అన్ని పోషకాలు ఉన్న ఆహారాన్ని తినాలని తద్వారా బిడ్డకు అన్ని పోషకాలు అందుతాయని సంపూర్ణ ఆరోగ్యంతో బిడ్డ పుడతారని ఆమె తెలిపారు. విధిగా వైద్యులు సూచించిన ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆమె అన్నారు . అనంతరం ఖమ్మం జిల్లా చింతకానికి చెందిన ఎన్ఆర్ఐ బాబు డొనేట్ చేసిన టీవీని ఆమె ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ లక్ష్మి ,సిడిపిఓ ప్రమీల, ఎ.సి.డి.పి.ఒ. సలోమీ, సూపర్వైజర్ సక్కుబాయి స్థానిక అంగన్వాడీ కార్యకర్త శంకరమ్మ




శ్రీదేవి సీతారావమ్మ ,సరళ,బొంత నాగేశ్వరి,ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు..

**చంద్రుగొండ సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పూర్వ విద్యార్థి నేరెళ్లకుంట సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ ఏడాది పదో తరగతి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల తరుపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తే వారికి మంచి పేరు తీసుకురావడంతో పాటు చదివిన పాఠశాలకు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు సైతం మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయులు మంజుశ్రీ, నరసింహారావు, శకుంతల తదితరులు పాల్గొన్నారు.



# పీసీసీ మెంబర్ల నియామకం

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కోక్క నియోజకవర్గానికి ఇద్దరి చొప్పున నియామకం

## పాలేరుకు రేణుక,సంబాని, రాయలతోపాటు కొత్తవారికి చాన్స్


**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20(విజయంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన అడుగు వేసింది. నియోజకవర్గ ఇన్ చార్జ్ లను ఏర్పాటు చేసే అవకాశం లేకపోవడంతో పార్టీ బలోపేతం కోసం తెలంగాణ ప్రదేశ్ కమిటీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక్కోక్క నియోజకవర్గానికి ఇద్దరు పీసీసీ మెంబర్లుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. పీసీసీ కార్యాలయ ఇన్‌చార్జ్ నూతనంగా పీసీసీ మెంబర్లుగా ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగింది. వారందరికి బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కానున్నారు. అయితే ఇప్పటికే నియోజకవర్గంలో టిక్కెట్ ఆశిస్తున్నవారిలో సామర్థ్యం కల్గిన వారితో పాటు సీనియర్లకు అవకాశం కల్పించారు.









### పీసీసీ మెంబర్లు వీరే

పీసీసీ మెంబర్లుగా నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున నియమించినట్లు తెలుస్తోంది. పీసీసీ అధికారిక ప్రకటన చేయకపోయినప్పటికి ఇప్పటికే నాయకులకు వచ్చిన ఫోన్ల ద్వారా కొన్ని పేర్లు బయటకు వచ్చాయి. పాలేరు నియోజకవర్గానికి మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి తో పాటు పాలేరు టిక్కెట్ ఆశిస్తున్న రాయల నాగేశ్వరరావుకు పీసీసీ మెంబర్లుగా నియమించారు. అలాగే ఖమ్మం నియోజకవర్గానికి టిక్కెట్ ఆశిస్తూ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఎండీ.జావిద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చుకాయల వీరభద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ లను నియమించినట్లు తెలుస్తోంది. వైరా నియోజకవర్గంలో మాలోతు రాందాసునాయక్, వడ్డె నారాయణరావు, కొత్తగూడెంకు పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములు, ఇల్లందుకు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, చీమల, సత్తుపల్లికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ నియమించినట్లు తెలుస్తోంది. ఇంకా అన్ని నియోజకవర్గాలకు నియమించగా అధికారికంగా పేర్లు ప్రకటన రాలేదు. అయితే ఇప్పటికే ప్రకటించుకున్న నాయకులకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపారు.

### నేలకొండపల్లిలో సంబరాలు

పాలేరు నియోజకవర్గ నుంచి తెలంగాణ పీసీసీ మెంబర్ గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావును నియమించిన సందర్భంగా నేలకొండపల్లి మండల నాయకులు రాయల నాగేశ్వర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల అంజనీ ఆధ్వర్యంలో ఘనంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జెర్రీపోతుల అంజనీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడే నాయుకుడు రాయల నాగేశ్వరరావు అని అన్నారు. అలాంటి కష్ట పడి పని చేసే వ్యక్తికి పీసీసీ మెంబర్ గా పదివి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల ఎస్సీసెల్ సెల్ అధ్యక్షుడు జల్లెపల్లి నాగేశ్వరరావు,వడ్డే జగన్, నేలకొండపల్లి మండల ఐఎన్‌టీయుసీ అధ్యక్షుడు మామిడి కృష్ణ, యడ వల్లి తిరుపతి రావు, బండారి,ఎస్ కె.యాకుబ్, ఉన్నం వెంకటేశ్వర్లు, భూక్యా రవి, పల్లపు నాగయ్య, గోళ్ళ వీరయ్య, కాసే బోయిన మల్లయ్య నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు పగడికత్తుల సుదర్శన్,మర్తి కోటేశ్వర రావు,గొలుసు పవన్, భూక్యా రవి,భూక్యా బాలాజీ,దనవత్ సంతోష్,అనంత్ నాగేంద్ర బాబు,పచ్చిపాల సాయి,ఎర్ర శివ,గుడెల్లి చంద్ర కాంత్,జనగాం అజయ్, షేక్ అక్రం,పల్లపు పుల్లయ్య,లాక్కం బక్కయ్య,రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## తల్లి బిడ్డ ఆరోగ్యమే అంగనవాడీల ప్రధమ లక్ష్యం

◆ డిడబ్ల్యూఓ వరలక్ష్మి

**చంద్రుగొండ సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** తల్లి బిడ్డ ఆరోగ్యమే అంగన్వాడీల ప్రథమ లక్ష్యం అని డిడబ్ల్యూఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం బెండా లపాడు పంచాయతీ కార్యాలయంలో జరిగిన పోషన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు.గ్రామాల్లో నేడు అంగన్వాడీలు పౌష్టికాహార కేంద్రాలు తయారైనాయాన్నారు. చిన్నారులు వయస్సుకు తగ్గ బరువు ఉండేలా నా బాధ్యత అంగన్వాడీ టీచర్లు, ఆయాల పై ఉందన్నారు. తల్లిదండ్రులు సైతం బరువు తక్కువ ఉన్న ఈ విషయాలన్నీ గుర్తించి స్థానిక అంగన్వాడీ కేంద్రాల్లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ నిర్మల జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల రాణి, సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, జిపి సెక్రెటరీ సతీష్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఈ భవనం గతి ఇంతేనా..?

◆ కూలుతున్నా పట్టించుకోరా..?

**ఏన్కూరు, సెప్టెంబర్ 20(విజయం న్యూస్):** మండల విద్యావ్యవస్థకు మూలమైన మండల వనరుల కేంద్ర భవనం ఏళ్ల తరబడి అద్వాన స్థితిలో కొట్టుమిట్లాడుతున్నది. ఇప్పటికే భవనం సగం కూలిపోగా మిగతాది కూలేస్థితికి చేరుకుంది. ఈ కార్యాలయంలోనే ఎంఈఓ తో పాటు సిబ్బంది బిక్కుబిక్కుమంటు విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించే



పరిస్థితి లేకుండా పోయింది. జిల్లా అధికారులు తరచూ ఇక్కడికి వస్తున్నప్పటికీ దీని గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మండలంలో ఎన్నో నూతన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నప్పటికీ మండల వనరుల కేంద్ర భవనానికి నూతన భవనం నిర్మించకపోవడం శోచనీయం. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగ్గిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ కార్యాలయంలోకి తరచూ పాములు కూడా వస్తున్నాయి. దీంతో సిబ్బంది భయం భయంగానే విధులు నిర్వహిస్తున్నారు.

## వైరా నియోజకవర్గ బిజెపి కన్వీనర్గా నెల్లూరి కోటేశ్వరరావు

**వైరా సెప్టెంబర్ 20 (విజయం న్యూస్):** భారతీయ జనతాపార్టీ వైరా నియోజకవర్గ కన్వీనర్గా నెల్లూరి కోటేశ్వరావును నియమించింది .బిజెపి పార్టీలో చురుకైన యువ నాయకత్వంతో బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర బిజెపి నాయకత్వం కొణిజర్ల మండలం అనంతారం గ్రామానికి చెందిన నెల్లూరి కోటేశ్వరావును వైరా నియోజకవర్గ బిజెపి కన్వీనర్గా నియమించింది. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ కన్వీనర్‌గా నియమితులైన నెల్లూరి కోటేశ్వరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకత్వం నా మీద నమ్మకంతో వైరా నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు తన బాధ్యతలను రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు నిర్వహిస్తూ పార్టీని అభివృద్ధి చేస్తానన్నారు నా మీద మీద నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సీనియర్ నాయకులు గరికపాటి మోహన్ రావు ,పొంగులేటి సుధాకర్ రెడ్డి కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఖమ్మం జిల్లా రథసారథి గల్లా సత్యనారాయణ ఖమ్మం జిల్లా నాయకులకు వైరా నియోజకవర్గ నాయకులకు ప్రతి ఒక్కరికి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.




విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.